
సాలభం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు నరసింగరావు


రేవళ్లలో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్


వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ అమల, సర్పంచ్‌లు


దాలిపాడులో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్యులు

క్లుప్తంగా

20న చింతపల్లిలో వై.వి.సుబ్బారెడ్డి పర్యటన

కొయ్యూరు: చింతపల్లిలో ఈనెల 20న వైఎస్సార్‌సీపీ ఉమ్మడి విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్, అల్లూరి జిల్లా పార్టీ పరిశీలకులకు వై.వి.సుబ్బారెడ్డి పర్యటించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న సమావేశానికి పార్టీ ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఐటీడీఏ పీవోకు వినతి


పీవో సూరజ్ గనోరేకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ అమల, సర్పంచ్ సుబ్బలక్ష్మి

చింతూరు: మండలంలోని రైతులకు ఐటీడీఏ ద్వారా సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు అందజేయాలని ఎంపీపీ సవలం అమల, సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి ఐటీడీఏ పీవో సూరజ్ ధనుంజయ్ గనోరేను కోరారు. ఈ మేరకు వారు బుధవారం పీవోకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు సబ్సిడీపై ఇంజన్లు అందించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

రోడ్డు పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న డీఈ నరేన్‌కుమార్

చింతపల్లి: జాజులపాలెం నుంచి అంజలిశని వారం వరకు రహదారి నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ మేరకు పంచాయతీరాజ్ డీఈ నరేన్‌కుమార్ బుధవారం పనులను పరిశీలించారు. జాజులపాలెం-అంజలిశని వారం వరకు 4.65 కిలోమీటర్ల రహదా 800 మీటర్ల సీసీ రోడ్డు , 3.85 మీటర్లు బీటీ రోడ్డు పనులకు ఉపాధి హామీ పథకం నిధులు రూ.2 కోట్లు మంజూరైనట్టు చెప్పారు. ఆయా పనులు పూర్తయితే పలు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. జేయి బాలకిశోర్ తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట

రాజవొమ్మంగి: దూసరపాములోని ఆంజేనేయ స్వామి వారి ఆలయంలో సీతారాములు, లక్ష్మణ సమేత ఆంజేయస్వామి వారి విగ్రహాలను బుధవారం ప్రతిష్ఠించారు. లలిత త్రిపుర సుందరీదేవి, రాజరాజేశ్వరీదేవి విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. విగ్రహ దాతలు కనిగిరి వీరభద్రరావు, సూర్యశ్రావణి దంపతులు, రామకృష్ణ, సత్యనాగలక్ష్మితో పాటు భక్తులు పాల్గొన్నారు. దాతలు సూర్యనారాయణ, నాగరత్నం దంపతుల ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన


పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం

హుకుంపేట: మండలంలోని రంగోశీల పంచాయతీ బలోర్గా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం బుధవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పాటు జెడ్పీ నిధులతో గ్రామల్లో రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. సర్పంచ్ తాంగుల సర్పంచ్ ముత్యాలమ్మ, నాయకులు మోహన్‌దాసు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


వాహనాన్ని తనిఖీ చేస్తున్న సిబ్బంది

పాడేరు రూరల్: పాడేరు-చోడవరం ప్రధాన మార్గంలోని కందమామిడి జంక్షన్ వద్ద ఎస్ఐ లక్ష్మణ్, తన సిబ్బందితో కలిసి బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న మూడు ప్రయివేటు జీపులు, ఒక బొలేరో వాహనంపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు.

పేదల చెంతకే వైద్యం

జి.మాడుగుల: జగనన్న ఆరోగ్య సురక్ష గిరిజనులకు ఒక వరమని, దీన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు తెలిపారు. మండలంలో సొలభవ సచివాలయం-2లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తమర్బ నరసింగరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల చెంతకే ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని అందించడం హర్షణీయమన్నారు. వైద్య శిబిరాన్ని సర్పంచ్ హనుమంతరావు, ఎంపీటీసీ సభ్యుడు చిన్నారావు ప్రారంభించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్ ఆకట్టుకుంది. ఎంపీటీసీ సభ్యుడు గబ్బాడి సన్యాసిదొర, జేసీఎస్ మండల కన్వీనర్ ఎల్.కళ్యాణం, డాక్టర్లు విఘ్నేష్, ఆర్.బాలు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని రేవళ్లలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 325 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. వైస్ ఎంపీపీలు అంబటి నూకాలు, ఎ.వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర గాడి నాగమణి, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, సొమన్న దొర, జె.రాజకుమారి, ఆర్.వెంకటలక్ష్మి, భవానీ, కె.చింతల్లి, రమాదేవి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మురిసినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు జె. బాబులు, ఎంపీటీసీ సభ్యుడు బి.అప్పారావు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, నాయకులు సత్యనారాయణ, ఎంపీడీవో లాలం సీతయ్య, వైద్యులు సంపత్‌బాబు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని కొమ్మంగి సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లచ్చపాత్రుడు, సర్పంచ్ లక్ష్మి, జిల్లా కమిటీ కార్యదర్శి గణబాబు, ఐసీడీఎస్ సీడీపీవో రమణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 455 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీపీ పాయం రంగమ్మ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాసు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారి సునీల్ కుమార్, మేరు కులం డైరెక్టర్ దీకొండ గంగాధర్‌రావు, సర్పంచ్ హేమంత్, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, లక్ష్మి, కార్యదర్శి సురేష్, వైద్యులు సాయికిరణ్, రమణారావు, శ్రీనివాసమూర్తి, బాలు, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని తుమ్మల గ్రామ సచివాలయ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ సవలం అమల మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా చెంతనే వైద్యం అందుతోందన్నారు. ప్రజలంతా వీటిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా 250 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్‌లు కె.రామారావు, వి.ప్రసాద్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కొమ్మంగిలో గర్భిణులకు సీమంతం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య , సర్పంచ్ లక్ష్మి తదితరులు

అడ్డతీగల: మండలంలోని డి.భీమవరంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 606 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీడీవో రంగారావు, వైద్యాధికారులు స్పందన, నాగ ప్రత్యూష, సర్పంచ్ సీహెచ్.శంకరబాబు, మలేరి యా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు నడిపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని దాలిపాడు గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 441 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా చేపట్టి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేయడం హర్షణీయమన్నారు. వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వి.సుబ్బలక్ష్మి, సర్పంచ్ కె.వెంకాయమ్మ, మండల సచివాలయ కన్వీనర్ కె.కనకరాజు, వైద్యాధికారి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో లోదొడ్డి సచివాలయం వద్ద బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 252 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ లోతా రామారావు, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, వైద్యులు రహీమా, నస్రీన్, సేవ సుజి, ఉషశ్రీ, నానాజీ తదితరులు వైద్య సేవలందించారు.

సీడీపీవో దేవమణి, హెల్త్ ఎడ్యూకేటర్ సుధాకర్, ఎంపీహెచ్ఈఓ లక్ష్మణరావు, ఎంఎల్‌హెచ్‌పీలు భవాని, సరస్వతి, మురళి, రమ్య, కుమారి, లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ నాగేశ్వరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు శామ్యూల్, పద్దరాజు, ఏఎన్ఎం, ఆశ, అంగన్‌వాడి వర్కర్లు పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు.


కూనవరంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


డి.భీమవరంలో వైద్య సేవలందిస్తున్న అధికారులు, సిబ్బంది


లోదొడ్డిలోని శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గ్రామాల్లో గడప గడపకు విశేష ఆదరణ
- ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుకు ఘన స్వాగతం
- గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి హామీ


గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

రంపచోడవరం: మండలంలోని బి.వెలమలకోట గ్రామ సచివాలయం భీరంపల్లి పంచాయతీ పరిధిలో ఉసిరిజొన్నలు, గొట్లగూడెం, చిన్నబీరంపల్లి, పెదబీరంపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది.కార్యక్రమంలో పాల్గొన్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో 325 గడపలను వారు సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, అనేక పథకాలు అమలుచేస్తున్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామ గుర్తించిన గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తోందన్నారు. ఫలితంగా గ్రామాల్లో సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. సుపరిపాలన, సంక్షేమ పాలనతో పాటు అభివృద్ధి పనులు చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమకు లభిస్తున్న ఆదరణకు సాక్ష్యమే జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలని చెప్పారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి , మండల కన్వీనర్ రామన్నదొర , వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో-ఆప్షన్ సభ్యుడు, సొసైటీ ప్రెసిడెంట్, వైస్ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరకు ఎంపీ మాధవి ఔదార్యం

- చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం చేస్తున్న శివప్రసాద్

కొయ్యూరు: ఎంపీ మాధవి స్పందనతో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి కుటుంబానికి నేను సైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ బుధవారం రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. మండలంలో బాలారం గ్రామంలో ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన నాగులపల్లి కొండబాబు కుమార్తె చిన్నారి స్వీటీ అనారోగ్యంతో బాధపడుతుంది. చిన్నారి చికిత్స నిమిత్తం సాయం కోసం అరకు ఎంపీ మాధవి దృష్టికి పలువురు విన్నవించారు. దీంతో తక్షణమే ఎంపీ మాధవి స్పందిచారు. చిన్నారి చికిత్స నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం చేయాలని శివప్రసాద్‌కు తెలిపారు. ఎంపీ ఆదేశాలతో శివప్రసాద్ నగదు అందజేశారు. చిన్నారిని ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

విద్యార్థికి యూటీఎఫ్ ఆర్థిక సాయం



విద్యార్థి రుషివర్ధన్‌కు ఆర్థికసాయమందిస్తున్న యూటీఎఫ్ సభ్యులు

రాజవొమ్మంగి: మండలంలోని చికిలింత గ్రామంలో టపాసు పేలి తీవ్ర గాయాలపాలైన జుర్రా రుషివర్ధన్‌కు బుధవారం యూటీఎఫ్ సభ్యులు సాయమందించారు. గ్రామంలో 3వ తరగతి చదువుకుంటున్న రుషివర్ధన్ ఇటీవల ఆటలాడుతూ టపాసు వెలిగిస్తుండగా పేలి కంటిపై, ముఖంపై గాయాలైన సంగతి తెలిసిందే. చికిత్స అనంతరం బాలుడు కోలుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న యూటీఎఫ్ సభ్యులు సేకరించిన విరాళం రూ.40,650లరె పేద కుటుంబానికి చెందిన రుషివర్ధన్‌కు అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. యూటీఎఫ్ ప్రతినిధులు పైడి మల్లు, రమణ, శ్రీను, రాజుబాబు, సత్యవతి, సర్పంచ్ సూరిబాబు, ఉపాధ్యాయులు శేఖర్‌బాబు, రామకృష్ణ, చిట్టిబాబు, రాజ్‌కుమార్, బుజ్జి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం


రైతులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అరకులోయ రూరల్: ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లకోయి లక్ష్మణరావు అన్నారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు మండలంలోని చినలబుడు పంచాయతీలో మాలివలస, హట్టగుడ, చినలబుడు గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన బుధవారం పర్యటించారు. పొలం పనులు చేస్తున్న రైతులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుపరిపాలన అందిస్తూ ప్రజాదరణ పొందిన జగనన్న ప్రభుత్వంపై టీడీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని చెప్పారు. పార్టీ మరింత బలోపేతం కోసం సమష్టిగా పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీశ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. వైస్ ఎంపీపీ రామన్న, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్(శ్రీను), మండల కన్వీనర్ సంపత్‌కుమార్, సచివాలయం కన్వీనర్ రంజిత్‌కుమార్, నాయకులు నర్సింగ్, శెట్టి సోమేష్, వార్డు సభ్యుడు రాజ్‌కుమార్, గృహసారథి నర్సింగ్ పాల్గొన్నారు.

ఎస్టీ ధ్రువీకరణ పత్రం జారీపై విచారణ చేయాలి

అరకులోయ రూరల్: ఎస్టీ కులధృవీకరణ పత్రం జారీపై సమగ్ర విచారణ చేయాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్ చెప్పారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజనేతరులకు ఎస్టీ కులధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంతో అర్హులైన గిరిజనులకు అన్యాయం జరుగుతుందని, పత్రం జారీ చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు బుజ్జిబాబు, గురుమూర్తి, జగన్నాథం, హరి తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరం ప్రారంభం

రంపచోడవరం : రాజమహేంద్రవరం జీఎస్ఎల్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో రంపచోడవరంలో రెండు రోజులు పాటు నిర్వహించనున్న దంత వైద్య శిబిరాన్ని రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీఎస్ఎల్ మెడికల్ కాలేజ్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి పథకం ప్రారంభం


నేరేడుబందలో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఏఈ విజయ్‌కుమార్

జి.మాడుగుల: గడుతూరు పంచాయతీ నేరేడిబంద గ్రామంలో బుధవారం జల్‌జీవన్ మిషన్ నిధులతో ఏర్పాటు చేసిన గ్రావిటీ పథకాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్ ప్రారంభించారు. రోడ్డు మార్గాన 5 కిలోమీటర్లు కాలినడక నేరేడిబంద గ్రామానికి వెళ్లి ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో 60మంది జనాభా ఉన్నారు. ఈ సందర్భంగా ఏఈ విజయ్‌కుమార్ మాట్లాడుతూ తాగునీటి సమస్యపై స్థానికుల వినతిమేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జేజేఎం నిధులతో తాగునీటి పథకాన్ని ఏర్పాటుచేసినట్టు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారమవడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

సాగునీటి సమస్యకు పరిష్కారం


పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ శ్రీదేవి

రంపచోడవరం: భూపతిపాలెం సాగునీటి కాలువలో పూడికతీత పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. సాగునీటి కాలువలో పూడికతీత పనులపై ఐటీడీఏ స్పందనలో పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పీవో ఆదేశాల మేరకు పూడికతీత పనులకు అధికారులు చర్యలు తీసుకున్నారు. గ్రామంలో చేపట్టిన పనులను ఎంపీపీ బందం శ్రీదేవి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ శివారు భూములకు సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఆయకట్టుదారులందరూ సహకరించాలని కోరారు. సర్పంచ్‌లు రాజన్నదొరకుమారి, కాశీవెంకటలక్ష్మి, సచివాలయ కన్వీనర్ చిన్నాలుదొర తదితరులున్నారు .

గ్రామస్తుల నిరసన

అనంతగిరి: మండలంలోని మారుమూల పినకోట, పెదకోట, జీనబాడు పంచాయతీల్లో గిరిశిఖర గ్రామాలైన మద్రేబ్, తున్సిబు, దాయర్తి, గుర్రాలబైల్, గుమ్మంతి, పిచుమామిడి, కరకవలస, రాచకీలం, రెడ్డిపాడు గిరిజనులు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం డోలీమోసుకుంటూ, గుర్రాలతో వినూత్నంగా నిరసన తెలిపారు. సీపీఎం నాయకులు గోవిందరావు, నర్సింగరావు, సుధాకర్, జన్మరాజు, సుబ్బారావు, జమ్ములు తదితరులు పాల్గొన్నారు.

శివారు గ్రామాలకు రహదారులు


పనులను పరిశీలిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని దొడిపుట్టు పంచాయతీ రాంపుట్టు గ్రామంలో రూ.50లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, నేతలు బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం శివారు గిరిజన గ్రామాలన్నింటికీ పక్కా రహదారులు నిర్మిస్తోందన్నారు. సర్పంచ్‌లు గగధర్, వసంత, నాయకులు అర్జున్, శివ, గంగాధర్ పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో చేపడుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై డీటీ మత్స్యరాజుకు వివరణ కోరగా అక్రమ నిర్మాణం చేస్తున్న వారికి ఇప్పటికే హెచ్చరించామని, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొయ్యూరు: సింగవరంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని కోరుతూ ఆదివాసీ జేఏసీ నేతలు సూరిబాబు, బాబురావు, చిన్నారావు, చిన్నారావు,రమేష్, ప్రకాష్ తదితరులు తహసీల్దార్ తిరుమలరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న నిర్మాణాలు నిలిపివేయాలని కోరారు.

రేపటి నుంచి క్రికెట్ టోర్నీ

వై.రామవరం: మండల కేంద్రంలో ఈనెల 20 నుంచి స్థానిక యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి మెగా క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్టు క్లబ్ సభ్యుడు గొర్లె నరేష్ తెలిపారు. కొంతమంది వైఎస్సార్‌సీపీ నాయకుల సహకారంతో టోర్నీ నిర్వహిస్తున్నామని, విజేతలకు బహుమతి అందజేయనున్నట్టు పేర్కొన్నారు. టోర్నీలో పాల్గొనే టీమ్‌లు తమ పేర్లను గురువారం లోగా నమోదుచేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 6281199168, 9493783820, 6302970554, 6301113937 నంబర్లకు సంప్రదించాలని నరేష్ కోరారు.